జనం మెచ్చిన నాయకుడు వైఎస్ జగన్

- ప్రజా సంకల్పయాత్ర చరిత్రాత్మకమన్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు
- పాదయాత్ర పూర్తయి నాలుగేళ్లైన సందర్భంగా అన్ని చోట్లా సంబరాలు



మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పెనుకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో చేపట్టిన పాదయాత్ర పేదల బతుకుల్లో వెలుగులు నింపిందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. ప్రజా సంకల్పయాత్ర చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం పట్టణంలోని మడకశిర రోడ్డులోని మహానేత వైఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శంకరనారాయణ కేక్‌కట్ చేశారు. ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు వందలాది హామీలతో పేద ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకుని ముఖ్యమంత్రి అయిన అనంతరం హామీలను విస్మరించారన్నారు. అధికారమే పరమావధిగా చంద్రబాబు ఇతర పార్టీలతో కలసి ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నినా వెరవని ముఖ్యమంత్రి జగన్... తన పాదయాత్ర ద్వారా ప్రజలకు నవరత్నాల పథకాలను ప్రకటించి ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తున్నారన్నారు. నేడు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జగనన్న నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగలూరు బాబు, టౌన్ కన్వీనర్ బోయ నరసింహ, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ సునీల్ , కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, సద్దాం , భాస్కర్‌నాయక్, ఎంపీపీ గీత, జెడ్పీటీసీ శ్రీరాములు, జయశంకరరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: జనం మెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్... ఆయన చేసిన ప్రజాసంకల్పయాత్ర చరిత్రాత్మకం.. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు 3,648 కి.మీ 341రోజులు 2,516 గ్రామాలు నడిచి గ్రామస్వరాజ్యాన్ని తెచ్చారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని అన్నారు. వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక పరిగి బస్టాండ్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కత్తిరించి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల బాధలు, కష్టాలు తెలుసుకొని అధికారంలోకి రాగానే 98 శాతం హామీలు అమలు చేసిన నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. పాదయాత్ర అంటే ఒక యజ్ఞమని.. ధైర్యం, సత్తా, విలువలు అన్ని ఉండాలన్నారు. రీల్‌హీరో, వెన్నుపోటుదారులతో పాదయాత్ర కుదరదన్నారు. త్వరలోనే హిందూపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేసి చరిత్ర తిరగరాస్తామని చెప్పారు. వెన్నుపోటుతో పార్టీని లాక్కొని మరోసారి మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ సినిమా డైలాగులతో ఊగిపోవడం తప్ప ప్రజలకు చేసేదేమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు నాగేంద్రబాబు, జయరాముడు, మల్లికార్జున,గిరి, ఆయూబ్, మల్లికార్జునగౌడ్, రోషన్, చిన్నమ్మ, రహమత్‌బీ, నాగమణి, నాగేంద్రమ్మ,రహమత్, నాయకులు చంద్, లతీఫ్, మన్సూర్, ఖలీల్, ఇలియాజ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన ప్రజా సంకల్పయాత్ర చరిత్రలో నిలిచి పోయిందని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. వైఎస్ జగన్ ప్రజా సంకల్పయాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం మడకశిరలోని వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, మూర్తి, బజ్జప్ప, మంజునాథ్, తిమ్మప్ప, వేణు, తిమ్మారెడ్డి, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి పేర్కొన్నారు. ప్రజాసంకల్ప యాత్ర పూర్తయి నాలుగేళ్లు అయిన సందర్భంగా సోమవారం లేపాక్షి బస్టాండులోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. మహానేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజనరెడ్డి, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, సింగిల్‌విండో అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌గౌడ్, మంజు, బాలు, శంకర్‌రెడ్డి, తిప్పన్న, చంద్ర, శ్రీనివాసులు, మోహన్, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేసి నాలుగేళ్లు పూర్తికావడంతో సోమవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ రూప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ మారుతీరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు రాజ్‌గోపాల్‌రెడ్డి, వజీర్, రవిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక గుమ్మయ్యగారిపల్లి క్రాస్‌కు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరుకొని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పార్టీ పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పాలేజయరాంనాయక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు బాషా, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్, నాయకులు మేదరశంకర, రామచంద్రరెడ్డి, మూర్తి, రఘునాథరెడ్డి, అంగడి నారాయణరెడ్డి, ఆడవి శంకర, గుంటిపల్లి రంగారెడ్డి , గిరిధర్‌రెడ్డి, రమేష్ నాగభూషణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర పూర్తి చేసి నాలుగేళ్లు పూర్తికావడంతో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు, డీలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



హిందూపురం: సంబరాల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మడకశిర: వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న దృశ్యం



లేపాక్షి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



రొద్దం: కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గోరంట్ల: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



అమరాపురం: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

క్లుప్తంగా

మంత్రి పెద్దిరెడ్డిని కలసిన ఎమ్మెల్యే తిప్పేస్వామి



ఎమ్మెల్యే తిప్పేస్వామిని సన్మానిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మడకశిర: రాష్ట్ర మంత్రి, వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో సోమవారం రాత్రి చిత్తూరు జిల్లా పుంగనూరులో ఎమ్మెల్యే తిప్పేస్వామి భేటీ అయ్యారు. మర్యాద పూర్వకంగానే మంత్రిని కలిసినట్లు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా 'సాక్షి'కి తెలియజేశారు. మడకశిర నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించి ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలని మంత్రి సూచించారన్నారు.

పోకల అశోక్‌ను కలసిన ఎమ్మెల్యే ..

మడకశిర: ఎమ్మెల్యే తిప్పేస్వామి సోమవారం తిరుమలలో టీటీడీ బోర్డు మెంబర్, మడకశిర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు పోకల అశోక్ కుమార్‌ను కలిశారు. నియోజకవర్గం పార్టీ పరిస్థితిపై చర్చించినట్లు ఎమ్మెల్యే తిప్పేస్వామి 'సాక్షి'కి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మడకశిరలో మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేలా కృషిచేయాలని పోకల అశోక్‌కుమార్ కోరారన్నారు.

కొండూరులో భూముల పరిశీలన

లేపాక్షి: మండలంలోని కొండూరు గ్రామంలోని అసైన్డ్ భూములను సోమవారం సాయంత్రం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ పరిశీలించారు. కొర్లకుంట గ్రామానికి చెందిన కొందరు ఎస్సీలు తమ భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగానే ఆ గ్రామంలో పర్యటించిన సబ్‌కలెక్టర్ భూములు పరిశీలించి రైతులతో మాట్లాడారు. నివేదికను త్వరలోనే ఎస్సీ కమిషన్‌కు అందజేస్తామన్నారు. తహసీల్దార్ బాబు, రెవెన్యూ సిబ్బంది సబ్‌కలెక్టర్ వెంట ఉన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

లేపాక్షి: మండలంలోని కంచిసముద్రం సరిహద్దు నుంచి అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ధనుంజయ్ తెలిపారు. బిసలమానేపల్లికి చెందిన మధుసుదన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో 90 ఎంఎల్ 336 ప్యాకెట్లు, 180 ఎంఎల్ 20 ప్యాకెట్ల కర్ణాటక మద్యం తరలిస్తున్నారన్న సమాచారం అందిందన్నారు. వెంటనే అక్కడికి వెళ్లి మద్యం స్వాధీనం చేసుకుని మధుసూదన్‌పై కేసు నమోదు చేసుకుని ద్విచక్ర వాహనం సీజ్ చేశామన్నారు. అలాగే నగరిగెర సమీపంలో ఉన్న బీఎస్ఆర్ బార్ యజమాని, మేనేజర్‌లపై కూడా కేసు నమోదు చేశామన్నారు.

ఇంజినీరింగ్ కళాశాల డీన్‌గా హేమకుమార్



డీన్ హేమకుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కళాశాల సిబ్బంది

మడకశిరరూరల్: మండల పరిధిలోని ప్రభుత్వ వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్‌గా సోమవారం హేమకుమార్ బాధ్యతలు చేపట్టారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది డీన్ హేమకుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఆయన బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల నుంచి మడకశిరకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న అసోసియేట్ డీన్ డాక్టర్ రవిబాబు బాపట్ల కళాశాలకు బదిలీ అయ్యారు. కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హేమకుమార్ పేర్కొన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న తిమ్మరాయప్ప

పావగడ: 'అభివృద్ధి విషయంపై బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే వెంకటరమణప్ప పిలిచారు.. బహిరంగ చర్చకు తాను కూడా సిద్ధమే.. స్థలం, సమయం వెంకటరమణప్ప నిర్ధారించాలి' అని స్థానిక జేడీఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప స్పష్టం చేశారు. స్థానిక జేడీఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2012 లో తాగు, సాగు నీటి కోసం అనేక సంఘ సంస్థలతో తాము చేసిన పాదయాత్ర, పోరాటాల ఫలితంగా నేడు వాటి పనులు ప్రగతి పథంలో ఉన్నాయన్నారు. కురుబరహళ్లి గేట్ వద్ద మహిళా డిగ్రీ కళాశాల, 8 ఉన్నత పాఠశాల భవనాలు, కేటి హళ్లి, మరిదాసనహళ్లి గ్రామాలలో రెండు జూనియర్ కళాశాలలు, పట్టణంలోని జూనియర్ కళాశాలకు రూ 1.60 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు చెప్పారు. ఇవే కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం



ఈమె పేరు సుకన్య. సోమందేపల్లిలోని నక్కలగుట్టకాలనీలో నివాసముంటోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,36,474 లబ్ధి పొందారు. పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా సచివాలయ వ్యవస్థ ద్వారా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని సుకన్య తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేలును మరువబోమన్నారు.

- ఎమ్మెల్యే శంకరనారాయణ



సోమందేపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

సోమందేపల్లి: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సమ ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్ర మైన సోమందేపల్లి నక్కల గుట్ట కాలనీలో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం పథకాల లబ్ధి గురించి వివరిస్తూ బుక్‌లెట్లను అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ గతంలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు అందేవన్నారు. ప్రస్తుతం కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చారని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, వైస్ ఎంపీపీ వెంకట నారాయణరెడ్డి, స్థానిక నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, ఈడిన శివ, నాగభూషనం, రామచంద్ర మంజు, మున్నీ, రమేష్ నాయక్, ఎల్లారెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఇమామ్ వలి, నరసింహమూర్తి, సూరి తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

హిందూపురం: నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని వేడుకుంటున్నామని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి అన్నారు. సోమవారం చౌళూరులో రామకృష్ణారెడ్డి అభిమానులు రుపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, రాంమ్మూర్తి, నాగరాజు, సూరీ, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆఫీసు ఆవరణలో..

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ గంగప్ప ఆవిష్కరించారు. స్థానిక మున్సిపల్ ఆఫీసు ఆవరణలో సోమవారం ఉపాధ్యాయుల సమక్షంలో డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జయరాముడు, గిరి, మల్లికార్జునగౌడ్, ఎంటీఎఫ్ కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: జిల్లా రెడ్డి జేఏసీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, డాక్టర్ అశ్వర్థరెడ్డి, జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షుడు వెంకటేష్‌రెడ్డి పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ఈశ్వర్‌రెడ్డి, సడ్లపల్లి శివారెడ్డి, శ్రీరామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, తిమ్మారెడ్డి, బుసిరెడ్డి, మదనగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాలెండర్లను అందరికీ పంపిణీ చేశారు.

దోమల నివారణకు చర్యలు



సీహెచ్‌సీ ల్యాబ్‌లో రికార్డులు పరిశీలిస్తున్న మలేరియ సబ్ యూనిట్ అధికారి

రొళ్ల: గ్రామాల్లో దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకుంటామని మడకశిర మలేరియ సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రిని ఆయన సందర్శించారు. ఈ క్రమంలో ల్యాబ్‌ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చల్లని వాతావరణం కారణంగా దోమలు అధికంగా వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దోమలు కాటు వేయడంతో డెంగీ, మలేరియ, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు సోకే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య సిబ్బంది అన్ని గ్రామాల్లో ఇంటింటా పర్యటించి దోమలు నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ అరాధ్య, ఈఓఆర్డీ క్రిష్ణప్ప, ఎంపీహెచ్ఈఓ షమీవుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

రొద్దం: మండల కేంద్రంలోని వైఎస్సార్ జగనన్న లేఅవుట్‌లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో సోమవారం హౌసింగ్ అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ ఖాజామైనుద్దీన్ మాట్లాడుతూ ఇళ్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ రంగస్వామి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సోని, వైఎస్సార్‌సీపీ నాయకుడు వజీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సజావుగా చేపల చెరువు వేలం

లేపాక్షి: మండలంలోని పులమతి గ్రామ సచివాలయంలో సోమవారం ఉదయం గ్రామ సర్పంచ్ అశ్వర్థనారాయణ అధ్యక్షతను చెరువులో చేపల వేలాన్ని నిర్వహించారు. పరిగికి చెందిన అశ్వర్థప్ప రూ.1.65 లక్షలకు వేలం దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శివన్న, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, వీఆర్ఓ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్లతో మందుల పిచికారీ

హిందూపురం: వ్యవసాయంలో సాంకేతికత, ఆధునికతను జోడించి రైతులు పంట దిగుబడులు పెంచుకునేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ అన్నారు. పంటలపై ఆశించిన తెగుళ్లకు మందులు పిచికారీలో డ్రోన్ల సహాయంతో నివారించుకునేలా వెసులుబాటు కల్పిస్తోందన్నారు. సబ్సిడీపై డ్రోన్లను సీహెచ్‌సీ గ్రూపులకు అందజేయడం జరుగుతుందన్నారు.

మాతా శిశు మరణాలు తగ్గించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మనోహర్‌నాయక్

అమరాపురం: గ్రామాల్లో మాతా శిశు మరణాలు తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మనోహర్‌నాయక్ సూచించారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, కిల్‌కారి అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఈ.వెంకటేష్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

అగళి చెరువు మరువ పరిశీలన



మరువ పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మడకశిర(అగళి): అగళి చెరువు మరువను సోమవారం మైనర్ ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. చెరువు మరువలో నీరు లీకేజీ అవుతోంది. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మైనర్ ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. మరువ వద్ద మట్టిని తరలించడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు పేర్కొన్నారు. అనుమతి లేకుండా మరువ వద్ద మట్టిని తరలించవద్దని ఏఈ సూచించారు. ఒక వేళ అనధికారికంగా మట్టిని తరలిస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. ఏఈ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

మడకశిరరూరల్: మండల పరిధిలోని మెళవాయి క్రాస్ సమీపంలో సోమవారం ఉదయం 11 కేవీ విద్యుత్ వైరు తెగి రోడ్డుపై పడింది. గమనించిన స్థానికులు అటు, ఇటు నిలచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ సిబ్బంది ఎంత సేపటికీ రాకపోవడంతో రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించింది. ఆఖరికి ఓ యువకుడు కట్టే సాయంతో రోడ్డుపై పడిన విద్యుత్ వైరును పక్కకు తీసేశాడు. అనంతరం విద్యుత్ సిబ్బంది విద్యుత్ సరఫరాను ఆపి తెగిపోయిన వైరును లాగివేశారు.



కట్టె సాయంతో వైరును పక్కకు వేస్తున్న యువకుడు

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీరామ్‌యాదవ్



నియామకపత్రం అందుకుంటున్న శ్రీరామ్‌యాదవ్

పెనుకొండ: జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మండలంలోని ఇస్లాపురంకు చెందిన శ్రీరామ్‌యాదవ్ నియమితులయ్యారు. సోమవారం విజయవాడలో జరిగిన బీసీ సదస్సులో జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంగళరావు యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరాంయాదవ్‌ను జిల్లా కన్వీనర్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘం నాయకులు శ్రీరామ్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రొళ్ల: మండల పరిధిలోని బీజీ హళ్లి పంచాయతీ కేంద్రంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు, సర్పంచ్ సదాశివప్ప తెలిపారు.

గోరంట్ల: పట్టణంలోని నాల్గవ వార్డులో మంగళవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు శంకరనారాయణ మిల్ నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

హిందూపురం టౌన్: బెంగళూరులో ఆదివారం రాత్రి జరిగిన 2వ ఓపెన్ ఇన్విటేషనల్ నేషనల్ లెవెల్ కరాటే చాంపియన్ షిప్ 2023 పోటీల్లో పట్టణానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ పోటీల్లో పట్టణానికి చెందిన ఎస్.అలియా మొదటి స్థానంలో, ఎస్.సాధిక్ 2వ స్థానం, తన్ను మొదటి స్థానంలో, జాన్ విక్టర్, సజ్జాద్ మూడో స్థానాల్లో నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరాటే మాస్టర్ ఫైరోజ్ తెలిపారు.